B9 NEWS
నిజం - మా ఇజం

మన..
# ప్రజా పక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లో వెలువెడుతున్న
మన ప్రజా పక్షం
దినపత్రిక
దినపత్రిక లో పనిచేయుటకు
స్టాఫ్ రిపోర్టర్స్
మండలాల వారిగా రిపోర్టర్స్
అనుభవం ఉన్న వారికి
ప్రాముఖ్యత ఇవ్వబడును.
కాంటాక్ట్: 9063299910,7207808087

PUBLISHED FROM:
Telangana & Andhrapradesh
సంపుటి : 01 | సంచిక : 240 | ఆదివారం | 13-09-2026 | ఎడిటర్ : పులిజ్వాల చంద్రకాంత్ | పేజీలు : 08 | వెల : 05/-

## కేసీఆర్ నా సూచనలు పట్టించుకోలేదు


2

- రేవంత్ రెడ్డి ఆ తప్పు చేయకూడదు: రాజాసింగ్
- హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ చేయడానికి నిధులు మంజూరు చేయడాన్ని స్వాగతించిన రాజాసింగ్
- నిధుల వినియోగంలో స్థానిక ఎమ్మెల్యేలను భాగస్వాములు చేయాలని విన్నపం

## 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

- 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తెలంగాణ లక్ష్యం: శ్రీధర్ బాబు
- హైదరాబాద్ లో వికేంద్రీకృత నగర పాలనను అందుబాటులోకి తెస్తున్నామన్న శ్రీధర్ బాబు
- దీని కోసమే క్యూర్ యాక్ట్ 2026ను రూపొందించామని వెల్లడి
- హైదరాబాద్ ప్రపంచ స్థాయి మెట్రోపాలిటన్ సిటీగా ఎదిగిందన్న మంత్రి


2

## బీఆర్ఎస్ నేతలపై కేసులు..

మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది?: కేటీఆర్

- బీఆర్ఎస్ నేతలపై కేసులపై కేటీఆర్ స్పందన
- కేసులను కోర్టుల్లో ఎదుర్కొంటామని వెల్లడి
- మిస్ ఇంగ్లాండ్ ఆరోపణలపై డీజీపీకి ప్రశ్న
- తెలంగాణ పోలీసులు నిందితులను కాపాడుతున్నారా? అని నిలదీత
- మిల్లా మ్యాగీ ఆరోపణలతో గతంలో రాజకీయ దుమారం

2




## ధరణి పేరుతో బీఆర్ఎస్ భూదందా


2

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో లక్షల ఎకరాల అక్రమాలు
- ధరణి తప్పిదాలతో వందల మంది రైతుల ఆత్మహత్యలు
- దివాలా తీసిన విదేశీ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు
- బండారం బయటపడుతుందనే బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారు
- పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబమే బాగుపడింది
- అసెంబ్లీలో మంత్రి తీవ్ర ఆగ్రహం

మన ప్రజాపక్షం,డెస్క్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించిందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం శాసనసభలో 22-ఏ నిషేధిత భూములపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల ఆస్తులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ రెవెన్యూ సంస్కరణల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ రెవెన్యూ శాఖను తన వద్దే ఉంచుకుని భూ అక్రమాలకు పాల్పడ్డారని



# అన్ని సౌకర్యాలు అందిస్తాం

**గణేశ్ మండప నిర్వాహకులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ**

**అసెంబ్లీ ఆవరణలోని శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు.ఈ రివ్యూకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు హాజరయ్యారు.**

మన ప్రజాపక్షం,డెస్క్

గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత వహించాలని సూచించారు. ఇందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలన్నారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని అన్నారు. సమస్యలు ఏమున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలి**

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని సూచించారు. తమ

2

## భక్తితో గణనాథుడిని పూజిద్దాం

గణేశ్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ఆవరణలోని శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు.



## బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ...

కొండా సురేఖ తొలగింపుపై తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు

- తెలంగాణ భవన్‌లో 'నమూనా అసెంబ్లీ' నిర్వహించిన బీఆర్ఎస్
- సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యంగ్యాస్త్రాలు
- మాజీ మంత్రి కొండా సురేఖ తొలగింపుపై తలసాని సెటైర్లు
- 100 రోజుల హామీల అమలుపైనా చురకలు అంటించిన బీఆర్ఎస్
- అసెంబ్లీ నుంచి సస్పెన్షన్‌కు నిరసనగా ఈ కార్యక్రమం

2

మన ప్రజాపక్షం,డెస్క్

కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీ విమర్శనాస్త్రాలు సంధించింది. తమ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 'మాక్ అసెంబ్లీ' నిర్వహించారు. ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, ప్రభుత్వ హామీల అమలుపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు.ఈ మాక్ అసెంబ్లీలో జహీరాబాద్

## పనులు వేగవంతమయ్యాయి

- ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంతమయ్యాయి: కిషన్ రెడ్డి
- రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన కిషన్ రెడ్డి
- ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు రక్షణశాఖ సమ్మతి తెలిపిందని వెల్లడి
- డీపీఆర్, మాస్టర్ ప్లాన్ ప్రక్రియ త్వరగా ముగించాలని నిర్ణయించామన్న కేంద్ర మంత్రి

2


## ట్రెండ్ ఫాలో అవుతున్నారా..

**1980ల రెట్రో ఫొటో ఎడిటింగ్ ట్రెండ్ ఫాలో అవుతున్నారా..అయితే జాగ్రత్త..**

మన ప్రజాపక్షం,డెస్క్

సోషల్ మీడియాలో ప్రస్తుతం 1980ల రెట్రో ఫొటో ఎడిటింగ్ ట్రెండ్ వైరల్‌గా మారింది. చాలా మంది తమ ఫొటోలను 1980 దశకం నాటి ఫొటోలుగా మార్చుకుని సంబరపడిపోతున్నారు. అయితే, ఈ ట్రెండ్‌ను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు

2



2

## చట్టసభలపై నమ్మకం లేదా.?

**కేసీఆర్..మాక్ అసెంబ్లీకి కూడా రాలేదంటే చట్టసభలపై నమ్మకం లేదా.?: మంత్రి సీతక్క**

మన ప్రజాపక్షం,డెస్క్

బీఆర్ఎస్‌పై తెలంగాణ మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నిర్వహించింది మాక్ అసెంబ్లీ కాదని.. డెమోక్రసీని గులాబీ పార్టీ ఖూనీ చేసిందని ధ్వజమెత్తారు. ఈరోజు (శనివారం) అసెంబ్లీ లాబీలో మీడియాతో మంత్రి సీతక్క చిట్‌చాట్ చేశారు. ఎర్రవల్లిలో బీఆర్ఎస్ఎల్పీ మీటింగ్ నిర్వహించి, ఆ పార్టీ

# బ్రిక్స్ సదస్సు

**జిన్‌పింగ్‌కు రామేశ్వరం ఆలయ విశిష్టతను వివరించిన మోదీ**

- ఢిల్లీలోని భారత్ మండపంలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ప్రారంభం
- ప్రపంచ నేతలకు స్వాగతం పలికే వేదికపై రామేశ్వరం ఆలయ చిత్రం
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఆలయ ప్రాముఖ్యతను వివరించిన ప్రధాని మోదీ
- మానవతే ప్రథమం స్ఫూర్తితో భారత్ అధ్యక్షత వహిస్తోందని వెల్లడి
- బ్రిక్స్ ఎవరికీ వ్యతిరేకం కాదని, అందరినీ కలుపుకొని పోవాలని మోదీ పిలుపు

2


మన ప్రజాపక్షం,డెస్క్

దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సుకు హాజరైన ప్రపంచ దేశాల అధినేతలకు ప్రధాని నరేంద్ర మోదీ సాదరంగా స్వాగతం పలికారు. ఈ స్వాగత కార్యక్రమానికి తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయం చిత్రాన్ని బ్యాక్‌డ్రాప్‌గా

## వినాయక మండపాల ఉత్సవ కమిటీ సభ్యులకు జనగామ మున్సిపాలిటీ తరపున ముఖ్య సూచనలు



జనగామ, మన ప్రజాపక్షం:జనగామ పట్టణంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు తప్పనిసరిగా మున్సిపాలిటీ నిబంధనలను పాటించాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు. మండపాల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్లు తదితర అవసరాల కోసం మున్సిపాలిటీకి చెందిన రోడ్లను తవ్వాల్సిన పరిస్థితి ఏర్పడినప్పుడు ముందుగా సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లను తవ్వకూడదు అని సూచించారు. ఇష్టానుసారంగా రోడ్లను తవ్వడం వల్ల మున్సిపాలిటీ రోడ్లు దెబ్బతిని ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు, వాటిని తిరిగి మరమ్మతులు చేయడానికి మున్సిపాలిటీకి అదనపు వ్యయం మరియు శ్రమ అవసరమవుతుంది. అదేవిధంగా, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా, రోడ్డు మార్గాన్ని ఆక్రమించకుండా సరైన ప్రదేశంలో మరియు తగిన విధంగా వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలి. విగ్రహాలు, మండపాలు రోడ్డుకు అడ్డంగా లేదా ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా ఏర్పాటు చేయకూడదు అని అన్నారు. మున్సిపాలిటీ ఆస్తులు మన అందరి ఆస్తులు. ప్రజా రహదారులు, డ్రైన్లు, విద్యుత్ మరియు ఇతర ప్రజా ఆస్తులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. కాబట్టి వినాయక మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించి, నిబంధనలకు అనుగుణంగా ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని కోరుతున్నాము అని తెలిపారు.

## సేవ విభూషణ్ అవార్డు అందుకున్న ఎర్ర యాదగిరి



తిరుమలగిరి,మన ప్రజాపక్షం: తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన ఎర్ర యాదగిరి జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ తెలంగాణ భాష సాశీస్కృతిక శాఖ సౌజన్యంతో అందించిన సామాజిక కార్యకర్త, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సేవ విభూషణ్ అవార్డును ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, డాక్టర్ బాబు మోహన్, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల్ చారి చేతుల మీదుగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో అవార్డున అందుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో బాల్యవివాహాలు, బాలల హక్కులు, పల్లె కవులు కళాకారుల సమస్యలపై, మలిదశ ఉద్యమంలో సామాజిక ఉద్యమ కళాకారుడిగా పనిచేసినశీదుకు గాను అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కన్వీనర్ శ్రీనివాసరాజు, బ్రహ్మకుమారి, ఆంజనేయులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




## నెల్లుట్ల చెరువులో గణేష్ విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**జనగామ, మన ప్రజాపక్షం:**జనగామ పట్టణంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా నెల్లుట్ల చెరువులో గణేష్ విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జనగామ మున్సిపల్ కమిషనర్ చిమ్ముల రాజశేఖర్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, డిసిపి రాజా మహేంద్ర నాయక్ ఐపీఎస్, ఆర్డిఓ గోపీరాం సలహాలు, సూచనలతో నిమజ్జన ఏర్పాట్లను వివిధ శాఖల సమన్వయంతో పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నెల్లుట్ల చెరువు నిమజ్జన ప్రదేశంలో భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్, వే అప్రోచ్ రోడ్డు, క్రేన్లు, ట్రాక్టర్లు, రెండు బోట్లు తదితర అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా చర్యలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఆర్టీవో, ఫిషరీస్, టీజీ ఎన్పీడీసీఎల్, మున్సిపాలిటీ తదితర సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. నిమజ్జన ప్రదేశాన్ని సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించి, ప్రతి శాఖకు సంబంధించిన బాధ్యతలను స్పష్టంగా కేటాయిస్తూ సమన్వయంతో పనిచేస్తున్నారు. ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, వెలుతురు, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు



మరియు ప్రజలు అధికారులకు సహకరించి, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సూచనలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

## నూతన మార్కెట్‌లోనే క్రయవిక్రయాలు నిర్వహించాలి

జనగామ, మన ప్రజాపక్షం: జనగామ మున్సిపాలిటీ పరిధిలోని సంజయ్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన మార్కెట్ యార్డును పూర్తిస్థాయి సౌకర్యాలతో ప్రజలకు, వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావడానికి మున్సిపాలిటీ చర్యలు చేపడుతోంది. ఈ నూతన మార్కెట్‌లో కూరగాయలు, పండ్లు, పూలు, వెజ్ మరియు నాన్‌వెజ్ వ్యాపారాల కోసం అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. వ్యాపారులు సౌకర్యవంతంగా వ్యాపారం నిర్వహించేందుకు మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం తదితర మౌలిక వసతులను కల్పించడం జరిగింది. నూతన మార్కెట్‌కు వ్యాపారులను తరలించే ప్రక్రియలో భాగంగా గత నెల రోజులుగా మున్సిపల్ సిబ్బంది నిరంతరం వ్యాపారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మార్కెట్‌లోని సౌకర్యాలను వివరిస్తూ చైతన్యం




కల్పిస్తున్నారు. ప్రజలు కూడా నూతన మార్కెట్‌కు వచ్చి తమకు అవసరమైన కూరగాయలు, పండ్లు, పూలు మరియు ఇతర వస్తువులను కొనుగోలు చేయడంతో పాటు, క్రయవిక్రయాలను నూతన మార్కెట్‌లోనే నిర్వహించాలని జనగామ మున్సిపాలిటీ విజ్ఞప్తి చేస్తోంది. నూతన మార్కెట్ పూర్తిస్థాయిలో ప్రారంభమైన అనంతరం రోడ్లపై, వీధుల్లో మరియు ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా అనధికారికంగా వ్యాపారాలు నిర్వహించడాన్ని అనుమతించబడదు. నిబంధనలను ఉల్లంఘించి రోడ్లపై లేదా ఇతర అనధికార ప్రదేశాల్లో వ్యాపారాలు నిర్వహించినట్లయితే, మున్సిపల్ నిబంధనల ప్రకారం తగిన జరిమానాలు మరియు ఇతర చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాపారులు నూతన మార్కెట్‌కు తరలివచ్చేలా అవగాహన, సమన్వయం మరియు చైతన్య కార్యక్రమాలకు మున్సిపల్ సిబ్బంది ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం పనిచేస్తున్నారు. వ్యాపారులు మరియు ప్రజలు మున్సిపాలిటీకి సహకరించి సంజయ్‌నగర్ నూతన మార్కెట్‌ను విజయవంతంగా వినియోగించుకోవాలని జనగామ మున్సిపాలిటీ కోరుతోంది అని అన్నారు

## గణేష్ విగ్రహాల వ్యాపారులకు బిగ్ అలర్ట్
## ఆన్‌లైన్‌లోనే ట్రేడ్ లైసెన్స్, డిజిటల్ రసీదు తప్పనిసరి!

జనగామ, మన ప్రజాపక్షం:జనగామ పట్టణంలో వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు విక్రయించే వ్యాపారులందరికీ మున్సిపల్ పరిపాలన విభాగం ఒక కీలకమైన సూచనను జారీ చేసింది. మున్సిపాలిటీ పరిధిలో విగ్రహాల అమ్మకాలకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ పొందే విధానాన్ని ఈసారి పూర్తిగా ఆన్‌లైన్ వ్యవస్థకు మళ్లించారు. వ్యాపారులు సులభంగా లైసెన్స్ పొందేలా ప్రత్యేకంగా (హ్యాండ్‌హెల్డ్ పరికరాలు) ద్వారా ప్రక్రియను నిర్వహిస్తున్నారు. ఈ నూతన విధానంలో భాగంగా ఎలాంటి మాన్యువల్ లేదా చేతిరాత రసీదులు జారీ చేయబడవు. నిబంధనల ప్రకారం లైసెన్స్ రుసుమును కేవలం హ్యాండ్ హెల్డ్ డివైజ్ ల ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపారులు తాము చెల్లించిన ప్రతి రూపాయికి మున్సిపాలిటీ జారీ చేసే అధికారిక డిజిటల్ రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. ?పరిపాలనలో పారదర్శకతను పెంచేందుకు మున్సిపల్ యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. మున్సిపాలిటీ పేరు చెప్పి గానీ, ప్రజాప్రతినిధులు లేదా ఇతర అధికారుల పేర్లు వాడుకుని ఎవరైనా రికమండేషన్లు చేస్తూ అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనధికారిక వ్యక్తులకు ఎలాంటి నగదు చెల్లింపులు చేసి మోసపోవద్దని హెచ్చరించారు. ?వినాయక విగ్రహాల విక్రయదారులందరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించి, క్రమం తప్పకుండా ఆన్‌లైన్ విధానంలోనే ట్రేడ్ లైసెన్స్ పొందాలని కోరారు. “చెల్లించిన ప్రతి రూపాయికి అధికారిక రసీదు పొందండి – పారదర్శకతకు సహకరించండి” అనే పిలుపుతో, పట్టణాభివృద్ధికి మరియు నిబంధనల అమలుకు ప్రతి




ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా అభ్యర్థించారు.

## డిండి ప్రాజెక్టు పనులను తక్షణమే నిలిపివేయాలి

**ఎర్రవెల్లి,గోకారం,ఉల్పర, అజిలాపూర్ గ్రామాలను ముంపు నుంచి కాపాడాలి**

**పాలమూరు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు జేఏసీ పోరాటం**

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం :నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్థానిక గాంధీ పార్కులో ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జల సాధన సత్యాగ్రహ దీక్ష రైతులు, ప్రజాస్వామికవాదుల సహకారంతో విజయవంతమైంది. జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా చైర్మన్ మొసలి శ్యాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేందర్ రెడ్డి, రాఘవాచారి, నాగం శశిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు పాలమూరు ప్రాజెక్టులు, రైతుల సమస్యలపై సోయి లేదా అని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాకు నీటి తరలింపు పేరుతో పాలమూరు రైతులకు అన్యాయం జరుగుతున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. డిండి ప్రాజెక్టు పేరుతో పాలమూరు ప్రాంతంలోని రైతులు,



గ్రామాలు నష్టపోయే పరిస్థితిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, డిండి ప్రాజెక్టు పనులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎర్రవెల్లి, గోకారం, ఉల్పర, అజిలాపూర్ గ్రామాలను ముంపునకు గురిచేసే చర్యలను వెంటనే నిలిపివేసి, ఆయా గ్రామాలను ముంపు నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

**ప్రొఫెసర్ కోదండరాం సంఘీభావం**

జల సాధన సత్యాగ్రహ దీక్షకు తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం ఫోన్ ద్వారా సంఘీభావం తెలిపారు. పాలమూరు జిల్లా రైతాంగం నీటి హక్కుల కోసం పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటం న్యాయమైనదని ఆయన పేర్కొన్నారు. రైతుల హక్కులు, పాలమూరు ప్రాంతానికి న్యాయం జరిగేలా విధాన మండలిలో ఈ అంశంపై ఖచ్చితంగా మాట్లాడి న్యాయం కోసం కృషి చేస్తానని ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు.

**అజిలాపూర్‌కు పాదయాత్ర**

డిండి ప్రాజెక్టు పనుల వల్ల ముంపు ముప్పును ఎదుర్కొంటున్న గ్రామాల సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు ఉల్పర నుంచి అజిలాపూర్ వరకు పాదయాత్ర నిర్వహించేందుకు జేఏసీ సిద్ధమవుతోంది. పాలమూరు రైతాంగం హక్కుల కోసం, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. జల సాధన సత్యాగ్రహ దీక్షకు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేసిన వేలాది మంది రైతులకు, ప్రజలకు, ప్రజాస్వామికవాదులకు జేఏసీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొసలి శ్యాంప్రసాద్ రెడ్డి, వంగ లక్ష్మణ్ గౌడ్,సదానందం గౌడ్, కానుగు జంగయ్య, చెన్నకిష్టయ్య, బెక్కెం జనార్ధన్, తిమ్మప్ప, శ్రీనివాస్ నాయక్, టిజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మన ప్రజాపక్షం

# జిల్లా అభివృద్ధిపై దిశ సమావేశంలో విద్య, వైద్యం, ఉపాధి అంశాలను ఎజెండాలో చేర్చాలి

జనగామ, మన ప్రజాపక్షం:?జనగామ జిల్లా అభివృద్ధిని కాంక్షిస్తూ విద్య, వైద్యం మరియు ఉపాధి అవకాశాల కల్పనకు సంబంధించిన కీలక అంశాలను ఈ నెల 15న జరగనున్న దిశా సమావేశం ఎజెండాలో చేర్చాలని నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్తారి కోరారు. ఈ మేరకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, జనగామ జిల్లా దిశా కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ ప్రతిపాదనలపై ఎంపీ డాక్టర్ కడియం కావ్య సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ?జిల్లాలో విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ ఇప్పటికే మంజూరైన 'అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్' శంకుస్థాపనకు చర్యలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు జిల్లాకు కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ హైస్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం, నవోదయ విద్యాలయం మరియు అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను వెంటనే మంజూరు చేయించి, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ?వైద్య రంగానికి సంబంధించి జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రిలో పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అలాగే జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా సామాన్యులకు గుణాత్మక వైద్యం అందుతుందని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.?లింగాల ఘనపూర్ మండలం కళ్లెం గ్రామంలోని టెక్స్‌టైల్ పార్క్‌లో చేనేత, జౌళి రంగానికి సంబంధించిన పరిశ్రమలను పెద్ద ఎత్తున నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా స్థానిక చేనేత కార్మికులకు మరియు యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. ఈ అన్ని అంశాలపై దిశా సమావేశంలో సమగ్రంగా చర్చించి, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బిర్రు ఇస్తారి ఆకాంక్షించారు.



# రాజీ మార్గమే రాజ మార్గం

**రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో రాజీ పడవచ్చు**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నాగరాజు**

**3వ జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

ఖమ్మం,మన ప్రజాపక్షం :
రాజీ మార్గమే రాజ మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి, సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు తెలుపారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం ఖమ్మం న్యాయ సేవా సదన్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 15 లోక్ అదాలత్ బెంచ్‌ల ఏర్పాటు చేసినట్లు, ఇందులో ఖమ్మం హెడ్ క్వార్టర్ లో 9, సత్తుపల్లిలో 3, మధిరలో 3 బెంచ్ లు ఉన్నాయని అన్నారు. ప్రజలకు వేగంగా, సమర్థవంతంగా న్యాయం అందించేందుకు వీటిని ఏర్పాటుచేశామన్నారు. సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ/వైవాహిక వివాదాలు, ప్రీ-లిటిగేషన్ కేసులు, వినియోగదారుల వివాదాలు, రాజీపడదగ్గ కేసులన్నీ లోక్ అదాలత్ లో పరిష్కారం అవుతాయన్నారు. ప్రాచీన కాలం నుంచే మన సంస్కృతిలో సామరస్య పరిష్కార వ్యవస్థలు ఉన్నాయని, లోక్ అదాలత్ అనేది వివాదాలను త్వరగా, తక్కువ ఖర్చుతో ముగించే సరళమైన మార్గమని తెలిపారు. కోర్టు ఫీజులు చెల్లించి ఉంటే వాటిని సంబంధిత పక్షాలకు తిరిగి చెల్లిస్తారని, లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానమైన చట్టబద్ధత కలిగి ఉంటుందని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా సమయం, ధనం ఆదా అవుతుందని, కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా, కక్షలు-కార్పణ్యాలు లేకుండా రెండు పక్షాలకూ విన్-విన్ ఫలితం లభిస్తుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఇరుపక్షాల అంగీకారంతో తీర్పు వెలువడటం వల్ల మళ్లీ ఉన్నత కోర్టుల్లో అప్పీలు చేసుకునే అవసరం ఉండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అన్నారు. గతంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లలో ఖమ్మం జిల్లా న్యాయశాఖ, పోలీసు విభాగం, న్యాయవాదుల సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోనే 5వ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ వంటి మెట్రోపాలిటన్ ప్రాంతాలతో పోటీపడి ఈ స్థాయిని సాధించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ సమాజంలో వివాదాలను పరస్పర అవగాహన, ఒప్పందాల ద్వారా పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అత్యంత ప్రాముఖ్యమైన వేదిక అని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల బాధితులకు, వివాదంలో ఉన్న ఇరువర్గాలకు సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు చట్టబద్ధమైన శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. చిన్న చిన్న వివాదాలను ఇరుపక్షాలు కూర్చుని మాట్లాడుకోవడం వల్ల న్యాయస్థానాలపై కేసుల భారం తగ్గుతుందని తెలిపారు. పోలీసు శాఖ, బార్ కౌన్సిల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయధికారులు సమన్వయంతో పనిచేసి లోక్ అదాలత్ ద్వారా గరిష్ట సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని అన్నారు. గత లోక్ అదాలత్‌లో దాదాపు 5,800 కేసులు పరిష్కారం కాగా, ప్రస్తుతం 7,800 కేసులు సిద్ధంగా ఉన్నాయని, ఈ సంఖ్యను 10,000 దాటించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ వివాదాలను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో పరిష్కారం అయిన కేసులకు సంబంధించి చెక్కులను ప్రధాన న్యాయమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కోర్ట్ న్యాయమూర్తి వీ. శీనయ్య, ఎస్సీ, ఎస్టీ కోర్ట్ న్యాయమూర్తి పి.పి. కృష్ణార్జున్, కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి మహేష్ నాథ్, బార్ కౌన్సిల్ సభ్యులు ఎం. శ్రీనివాస రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్, జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి దేవీ మానస, న్యాయమూర్తులు కల్పన, శివరంజని, మురళీమోహన్, జ్యోతిర్మయి, రజని, బిందుప్రియ, ప్రవీణ్, నాగలక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్యానెల్ అడ్వకేట్లు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకింగ్/ఇన్సూరెన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







# విద్యుత్ షాక్ తో 3 మేకలు మృతి - రూ. 50 వేల నష్టం



జనగామ ప్రతినిధి, మన ప్రజాపక్షం:
మోటకొండూర్ మండల కేంద్రంలో విద్యుత్ షాక్ కారణంగా 3 మేకలు అక్కడికక్కడే మృతి చెంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన రైతులు బొట్ల యాదయ్య, అంగడి బిక్షపతిలకు చెందిన మేకలు తెగిపడిన విద్యుత్ తీగల సంపర్కంలోకి వచ్చి మరణించాయి. ఈ ప్రమాదం వల్ల తమకు సుమారు రూ. 50,000 వరకు ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధిత రైతులు వాపోయారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన బోట్ల సుశీల ఎల్లయ్య ఫౌండేషన్ ఈ విషయం తెలిసిన వెంటనే బోట్ల సుశీల ఎల్లయ్య ఫౌండేషన్ అధ్యక్షులు బోట్ల శ్రీనివాస్, ఉమామహేశ్వరిలు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మేకలను కోల్పోయి తీవ్ర దిగ్భ్రాంతిలో ఉన్న బాధిత రైతు కుటుంబాలను వారు పరామర్శించి ఓదార్చారు. ఈ కష్టసమయంలో ఫౌండేషన్ తరపున బాధితులకు తగిన సహాయ సహకారాలు అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరిహారం అందజేయాలని, విద్యుత్ సమస్యలు తీర్చాలని డిమాండ్ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, వెంటనే స్పందించి మండలంలో ప్రమాదకరంగా ఉన్న తీగలను సరిచేయాలని ఫౌండేషన్ అధ్యక్షులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి విచారకర సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే జీవనోపాధి కోల్పోయిన బాధిత రైతులకు ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీ మెకానిక్ అదృశ్యం.. ఆచూకీ కోసం పోలీసుల గాలింపు



ఉప్పునుంతల, మన ప్రజాపక్షం :
ఉప్పునుంతల మండల కేంద్రంలోని జప్తిసదగోడు గ్రామానికి చెందిన గద్ద సహదేవ్ (46) అదృశ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. సహదేవ్ ఆచూకీ కనిపించడం లేదంటూ ఆయన భార్య గద్ద జ్యోతి శనివారం గుంతల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై పుట్ట మహేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సహదేవ్ వృత్తి రిత్యా అచ్చంపేట ఆర్టీసీ డిపోలో మెకానిక్ గా పనిచేస్తున్నాడు. ఇందులో భాగంగా డిపోకు వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి తన బైకుపై ఇంటి నుంచి బయలుదేరాడు. ఆయన బైకు నెంబర్ టిఎస్ 31 కె 6595 గా పోలీసులు తెలిపారు. అచ్చంపేట ఆర్టీసీ డిపోకు వెళ్లిన అనంతరం సహదేవ్ తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు, బంధువులు అతని కోసం వివిధ ప్రాంతాల్లో వెతికారు. తెలిసిన వారిని ఆరా తీసినప్పటికీ ఇలాంటి సమాచారం లభించకపోవడంతో చివరకు పోలీసులను ఆశ్రయించారు. సహదేవ్ ఇంటి నుంచి బయలుదేరిన సమయంలో నీలిరంగు గీతలు ఉన్న చొక్కా, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. ఆయన ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సహదేవ్ గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే ఉప్పునుంతల పోలీసులను సంప్రదించాలని ఎస్ఐ పుట్ట మహేష్ కోరారు. సమాచారం అందించిన పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్లు 87126 57738,8712665496 అని తెలిపారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి




ఉప్పునుంతల, మన ప్రజాపక్షం : మండల కేంద్రంలోని కంసానిపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్(సిపిఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశా నాయక్ హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో సీతారామయ్య చౌదరి పేరు ఒక ప్రత్యేకమైన అధ్యాయమని అన్నారు. ఒక రాజకీయ నాయకుడిగా మార్క్సిస్టు సిద్ధాంత వేత్తగా పార్లమెంటేరియన్ గా రచయితగా విద్యార్థి ఉద్యమకారుడుగా లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా ఆయన సాగించిన ప్రయాణం దాదాపు ఐదు దశాబ్దాల భారత రాజకీయ పరిణామాలతో ముడిపడి ఉందన్నారు.సీతారాం మేస్త్రిర్ల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు.సిద్ధాంతం,పోరాటం ప్రజాస్వామ్యం లౌకికతకు జీవితాంతం అంకితమైన నాయకుడు అని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని లౌకిక భారతదేశాన్ని దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల ఐక్యతను బలోపేతం చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మాచర్ల రామస్వామి,సిపిఎం సీనియర్ నాయకులు మాచర్ల కిష్టయ్య,లక్ష్మయ్య,రాములు,జంగయ్య,నిరంజన్,వెంకటయ్య,దాసు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక సహకారంతో అంతరాష్ట్ర దొంగ అరెస్టు

నంద్యాల,మన ప్రజాపక్షం:
ఆగష్టు 20వతేదిన మహానంది కాలనీ రైల్వే క్వార్టర్స్‌లో తాళం వేసి ఉన్న ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనం జరిగిన కేసులో, తిమ్మసముద్రం వంశీ అనే 38 ఏళ్ళ నిందితుడిని నంద్యాల 3వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేశారు. అతను వెస్ట్ కోడిపల్లి, కళ్యాణదుర్గం మండలం, అనంతపురం జిల్లా వాసి. కేసు దర్యాప్తులో అతను ముద్దాయి దొంగతనం చేసిన తర్వాత గుంటూరు వెళ్లి వదిలి వెళ్ళిన టివిఎస్ పెప్ట్ స్కూటీని తీసుకెళ్లేందుకు 11.09.2026న రాత్రి నంద్యాలకు తిరిగి వచ్చిన సమయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పట్టుకున్నారు.నిందితుడిపై ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో మొత్తం 93 కేసులు నమోదైనట్లు విచారణలో వెల్లడైంది. స్వాధీనం చేసుకున్న దొంగిలించిన వస్తువుల్లో ఐ ఫోన్ 11, టామీ హిల్ ఫిగర్ వాచ్, ఏపీ 04 ఏఎన్ 0518 నంబర్లతో టివిఎస్ పెప్ట్ స్కూటీ ఉన్నాయి. వీటి విలువ సుమారు 67,000 రూపాయలు. ఈ కేసులో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సబ్ డివిజన్ సుస్మ మరియు సీఐ ఏ.వేణుగోపాల్, కానిస్టేబుల్ 683 వి.శేఖర్, కానిస్టేబుల్ 3192 మద్దిలేటిల ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగింది.




# 3000 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేసిన గోళ్ళ రాజేష్




నంద్యాల,మన ప్రజాపక్షం:
ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక వేత్త గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో నంద్యాలలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 3000 మట్టి వినాయక విగ్రహాలను పట్టణంలోని కల్పనా సెంటర్, టెక్కే మార్కెట్ యార్డ్ వద్ద ప్రజలకు అందజేశారు. ఈకార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు దోహదపడే విధంగా, విగ్రహాలను ఇంట్లోనే నిమర్జనం చేసే విధంగా ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, సీనియర్ న్యాయవాది తులసి రెడ్డి, తాతిరెడ్డి మనీష్ పాల్గొన్నారు. గోళ్ళ రాజేష్ మరియు ఇతర ప్రముఖులు పర్యావరణ హితమైన వినాయక చవితి పండుగగా మట్టి విగ్రహాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, పౌరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మరియు డిప్యూటీ తాసిల్దార్

ఉప్పునుంతల, మన ప్రజాపక్షం:
ఉప్పునుంతల మండల కేంద్రంలోని దేవదారి కుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ మంగమ్మ రతన్ సింగ్ ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తహసీల్దార్ రమేష్ సమక్షంలో గ్రామపంచాయతీ ఆవరణలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.త్వరితగతిన గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరు స్మార్ట్ రేషన్ కార్డు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, రెవెన్యూ శాఖ అధికారులు,పంచాయతీ కార్యదర్శి, గ్రామ రేషన్ డీలర్, వార్డ్ మెంబర్లు,నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు సహాయం అందించిన డా.మిన్న శివరామకృష్ణ విజయలక్ష్మి దంపతులు

**నిరుపేద ఎంబిబిఎస్ విద్యార్థులకు రూ 50 వేల ఆర్థిక సహాయం, పుస్తకాలు అందజేత**



సూర్యాపేట,మన ప్రజాపక్షం:జిల్లా కేంద్రంలో గత 30 సంవత్సరాలుగా నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ ఎంతోమందికి ప్రాణదానం చేసిన విజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు మిన్న శివరామకృష్ణ విజయలక్ష్మి దంపతులు తమ సామాజిక బాధ్యతను మరోసారి చాటుకున్నారు. ఇటీవల పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులు భీపంగ యశ్వంత్ నీట్ లో 1301 ర్యాంకు సాధించి ఉస్మానియాలో మామిడి ఇందు, నీట్ లో 10150 ర్యాంకుతో గాంధీ హాస్పిటల్లో ఎంబిబిఎస్ సీట్లు సాధించడం పట్ల వారిని అభినందిస్తూ ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు, మొదటి సంవత్సరానికి ఉపయోగపడే పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మిన్న శివరామకృష్ణ విజయలక్ష్మి దంపతులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులు ఉన్నత వైద్య విద్యలో సీటు సాధించడం ఆనందంగా ఉందన్నారు.వారు ఇరువురు పేదరికంలో ఉన్నారని చదువుకునేందుకు పేదరికం అడ్డుకాకూడదని ఆలోచనతో తాము ఈ ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. సమాజం అన్న కూడా స్పందించి వారి వైద్యవిద్యకు సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరాలలో కూడా ఇరువురి విద్యార్థులకు కావలసిన సహాయ సహకారాలను తమ ద్వారా అందజేస్తామన్నారు. డాక్టర్ దంపతుల దాతృత్వం పట్ల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.దాతలు అందించిన సహకారాన్ని సద్వినియోగం చేసుకొని వైద్యవిద్యను విజయవంతంగా పూర్తి చేసి నిరుపేదలకు వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి



సూర్యాపేట,మన ప్రజాపక్షం:వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం తాళ్లగడ్డలో ఫ్లేవర్స్ కేఫ్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కే ప్రజల అభిరుచికి అనుగుణంగా వివిధ రకాల రుచికరమైన షేక్స్, స్నాక్స్ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఫ్లేవర్స్ కేఫ్ ప్రజల ఆదరణ పొందుతూ మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. స్థానికంగా నూతన వ్యాపారాలు ప్రారంభించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పట్టణ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. అనంతరం మాట్లాడుతూ కేఫ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాధి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దామిడి ప్రదీప్ రెడ్డి,స్థానిక వార్డు కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్ గౌడ్, మహ్మద్ అంజద్ అలి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి,అనంతుల యాదగిరి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సాయికృష్ణ గౌడ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పడిదల రవి , గుంటూరు చిట్టి బాబు, గుణగంటి సైదులు గౌడ్, కక్కిరేణి యాదగిరి, బైరు రాజేష్, బైరు నిఖిల్, రాపర్తి సంజయ్, కక్కిరెని దేవేందర్, నిర్వాహకులు మారగోని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌లో ఇద్దరు విద్యార్థులు గల్లంతు

**మిత్రుడిని కలిసేందుకు వచ్చి కెనాల్‌లోకి దిగిన విద్యార్థులు**

**ఈత సరదా ఇద్దరి ప్రాణాలను బలిగొంది**

కోదాడ, మన ప్రజాపక్షం:
సెలవు రోజు మిత్రుడిని కలిసేందుకు వచ్చిన ఇద్దరు తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఈత సరదా విషాదాన్ని మిగిల్చింది. మునగాల మండలం ముకుందాపురం గ్రామంలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌లో శనివారం ఇద్దరు విద్యార్థులు నీటిలో గల్లంతై మృతిచెందిన విషాద ఘటన చోటుచేసుకుంది.రెండో శనివారం సెలవు కావడంతో కోదాడ పట్టణానికి చెందిన హరీష్ నాయుడు, గుడిబండ గ్రామానికి చెందిన లేకస్వరూప్ తమ తోటి విద్యార్థి, మిత్రుడు అనుదీప్‌ను కలిసేందుకు ముకుందాపురం వచ్చారు. అనంతరం ముగ్గురూ కలిసి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ వద్దకు వెళ్లి ఈత కొట్టేందుకు కాలువలోకి దిగారు. కొద్దిసేపటికే హరీష్ నాయుడు, లేకస్వరూప్ ప్రమాదవశాత్తు లోతైన నీటిలో గల్లంతయ్యారు. అనుదీప్‌ను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి అతడిని సురక్షితంగా బయటకు తీశారు.విద్యార్థులు గల్లంతైన సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని పరిశీలించి గాలింపు చర్యలు ప్రారంభించారు. విద్యార్థుల ఆచూకీ కోసం కాలువ నీటి మట్టాన్ని తగ్గిస్తూ రెస్క్యూ బృందాలు, పోలీసులు, స్థానిక గ్రామస్తులు కలిసి ముమ్మరంగా గాలించారు. సుమారు నాలుగు గంటలపాటు తీవ్రంగా శ్రమించిన అనంతరం ఇద్దరు విద్యార్థుల మృతదేహాలను గుర్తించి నీటి నుంచి బయటకు తీశారు. అనంతరం మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు.మిత్రుడిని కలిసేందుకు వెళ్లిన తమ పిల్లలు ఇక తిరిగి రారని తెలియడంతో తల్లిదండ్రుల గుండెలు పగిలేలా రోదించారు. ఉదయం నవ్వుతూ ఇంటి నుంచి వెళ్లిన బిడ్డలు సాయంత్రానికి విగతజీవులుగా తిరిగి రావడంతో కుటుంబ



సభ్యుల రోదనలు ముకుందాపురం పరిసరాలను కలచివేశాయి. తమ పిల్లల భవిష్యత్తుపై ఎన్నో కలలు కన్న తల్లిదండ్రులకు ఈ విషాదం తీరని శోకాన్ని మిగిల్చింది.చిన్న వయసులోనే ఇద్దరు విద్యార్థులు మృత్యువాత పడటంతో వారి కుటుంబాల్లో విషాదం నెలకొంది. తోటి విద్యార్థులు, మిత్రులు కన్నీరుమున్నీరుగా విలపించగా, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనతో కెనాల్ పరిసరాల్లో భద్రతా చర్యలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

# అండర్–14 ఇంట్రా డిస్ట్రిక్ట్ లీగ్‌కు కోదాడ క్రికెట్ అకాడమీ నుంచి 12 మంది ఎంపిక

కోదాడ, మన ప్రజాపక్షం:ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్-14 ఇంట్రా డిస్ట్రిక్ట్ క్రికెట్ లీగ్‌కు కోదాడ క్రికెట్ అకాడమీకి చెందిన 12 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. నల్గొండలోని మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన ఎంపికల్లో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించగా, అందులో కోదాడ క్రికెట్ అకాడమీకి చెందిన 12 మంది తమ అత్యుత్తమ ఆటతీరుతో లీగ్‌కు ఎంపికైనట్లు అకాడమీ కోచ్ షేక్ సిద్ధిక్ తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు ఈ నెలలో నిర్వహించనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంట్రా డిస్ట్రిక్ట్ లీగ్ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోనున్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ఆడే అవకాశం లభించడం క్రీడాకారుల భవిష్యత్ ప్రగతికి ఎంతో దోహదపడుతుందని కోచ్ పేర్కొన్నారు.ఎంపికైన క్రీడాకారులు: మణి సుందర్, అనీష్, హరి గోపాల్, నవదీప్, మురారి, హిందూ వర్ధన్, నూర్, మహాదేవ్, యోగేశ్వర్, లలిత్, అయాజ్, హితేష్.ఈ సందర్భంగా ప్రతిభావంతులైన యువ క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్‌కు కోదాడ క్రికెట్ అకాడమీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులను గుర్తించి, వారికి జిల్లా స్థాయిలో అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్న నల్గొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సయ్యద్ అమీన్‌ఉద్దీన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వెలుగులోకి వస్తున్న ప్రతిభకు ఇలాంటి అవకాశాలు ఎంతో




ఉపయోగపడతాయని, ఎంపికైన క్రీడాకారులు లీగ్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోచ్ షేక్ సిద్ధిక్ ఆకాంక్షించారు. క్రీడాకారుల ఎంపిక పట్ల అకాడమీ నిర్వాహకులు, తల్లిదండ్రులు, తోటి క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం:సిపిఎం జిల్లా కమిటి సభ్యులు గుంపల్లి అశోక్

బిజినపల్లి, మన ప్రజాపక్షం :
సిపిఎం అఖిల భారత మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సందర్భంగా బిజీనపల్లి మండల కేంద్రంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంపల్లి అశోక్ మాట్లాడుతూ సీతారశీ ఏచూరి భారత కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం లౌకిక వాదం సామాజిక న్యాయం పేదల కార్మికులు రైతులు హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడిన తెలిపారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరింత ఉధృతంచేయడమే సీతారాం ఏచూరి నిజమైన ఆశయాలు అన్నారు. ఆయన మార్గంలో సిపిఎం కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు రాములు నర్సింహా, ఎల్లయ్య, చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు





## అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బిజెపి నాయకులు అరెస్టు

చిలుకూరు, మన ప్రజాపక్షం:
చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన చిలుకూరు మండలం బిజెపి నాయకులను మార్గం మధ్యలో అరెస్టు చేసి చిలుకూరు పోలీస్ స్టేషన్ కు తరలించినారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులు సరికాదని ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన బిజెపి నాయకులను అక్రమ అరెస్టులు చేయడం సరైనది కాదని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని మోసపూరిత హామీలతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఎన్ని అరెస్టులు చేసినా భయపడేది లేదని పేద ప్రజల పక్షాన, విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటామని రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సతీష్, మార్కండేయులు, పాల్గొన్నారు.



## నందమూరి అభిమానుల స్టేట్ కన్వీనర్ జీఎల్ శ్రీధర్‌కు ఘన స్వాగతం

చిలుకూరు, మన ప్రజాపక్షం:
తిరుపతిలో దేవదర్శనం ముగించుకుని కోదాడ మీదుగా ప్రయాణిస్తున్న నందమూరి అభిమానుల కన్వీనర్ జీఎల్ శ్రీధర్ వారి మిత్రులు సాయిబాబా,సాంబా రెడ్డి,బద్రినారాయణ,మురళీ, శ్రీధర్లను కోదాడలోని తారా టీ స్టాల్ వద్ద నందమూరి అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు తూనం వెంకటేశ్వర్లు, చిలుకూరు మండలం రామాపురంకు చెందిన బాలకృష్ణ ఫ్యాన్స్ కోదాడ టౌన్ అధ్యక్షుడు షేక్ మీరాసాహెబ్ ఆధ్వర్యంలో అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జీఎల్ శ్రీధర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. అభిమానులు ఆయనను ఆత్మీయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నందమూరి అభిమానుల ఐక్యత, అభిమాన సంఘాల బలోపేతం, సామాజిక సేవా కార్యక్రమాలపై చర్చించారు. అభిమానులంతా ఐక్యంగా ముందుకు సాగుతూ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని అభిమానులను ఆకాంక్షించారు.కార్యక్రమంలో నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. జీఎల్ శ్రీధర్ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

మన ప్రజాపక్షం